గుమ్మిరేవుల పంచాయతీలో గ్రామసభ ఏర్పాటు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ సర్పంచ్ ముర్ల కమలమ్మ అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలు జ్వరాల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గ్రామగ్రామాన దోమల మందు స్ప్రేయింగ్ చేయించాలన్నారు. అలాగే పలు గ్రామాల నుండి వచ్చిన మంచినీటి, రహదారి యొక్క సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. నేలజర్త గ్రామంలో నీటి కుళాయి పనులు మధ్యలో ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని, అలాగే కొండజర్త గ్రామానికి పాఠశాల మంజూరు, పరసింగవరం రహదారి వంటి సమస్యలు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వెంకటరమణ, కూటమి సభ్యులు ముర్ల నారాయణ, నైనీ బోధరాజు, ముర్ల చల్లరావు, పంచాయతీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో గంజాయి నిర్మూలన

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు :ప్రత్యామ్నాయ పంటలతోనే గంజాయి సాగు నిర్మూలన సాధ్యమని, తద్వారా యువత పెడత్రోవన పడకుండా చర్యలు చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి నిర్మూలనపై నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, గంజాయి సాగు చేస్తున్న రైతులను పోలీసు శాఖ ద్వారా గుర్తించి వారికి గంజాయి సాగు వల్ల కలిగే సమస్యలను, ప్రత్యామ్నాయ పంటల వల్ల కలిగే లాభాలను వివరించి ప్రత్యామ్నాయ పంటల వైపు ఆకర్షించాలని సూచించారు. ముందుగా ఎస్ పి తుహిన్ సిన్హా వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ,గంజాయి సాగు వివరాలు, గంజాయి సాగు చేసే వారిపై తీసుకుంటున్న చర్యలు, కేసుల వివరాలను, పరివర్తన ద్వారా వారిలో తీసుకు వచ్చిన మార్పులను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పెదబయలు, చింతపల్లి, జి.మాడుగుల, జికే వీధి, అరకు, పాడేరు, హుకుంపేట తదితర తొమ్మిది మనలాలపై గంజాయి సాగు ప్రభావం ఉందని, గతంలో సుమారు 7,500 ఎకరాలలో పంట సాగు ఉండగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పులు తీసుకురావడం జరిగిందని, తద్వారా గత ఏడాది గంజాయి సాగు 1,039 ఎకరాలకు పడిపోయిందని వాటిని ధ్వంశం చేయడం జరిగిందని వివరించారు. గంజాయి సాగు రైతులపై కేసులు నమోదు చెయడ0, ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్ళించడం, ఇతర శిక్షణలు ఇవ్వడం, తదితర కారణాల వల్ల సాగు విస్తీర్ణం అనుకోని విధంగా తగ్గిందని, దానిని పూర్తిగా నిర్మూలించ వలసి వుందని చెపారు. రైతులు సిల్వర్ ఓక్, కాఫీ పంటలపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు.

కలెక్టర్ స్పందిస్తూ గంజాయి పంట పండించే వారిపై, రవాణా చేసేవారిపై, అమ్మేవారు, కొన్న వారిపై ఒకవైపు కొరడా ఝులిపిస్తూనే, ఇంకో వైపు వారిలో అవగాహన పెంచి గంజాయికి ప్రత్యామ్నాయంగా బతుకు తెరువుకుగల అవకాశాలను అందజేయా లని కలెక్టర్ వివరించారు. పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు పొందిన వారి వివరాలు సేకరించి గ్రామాల వారీగా గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిదంగా గంజాయి సాగు రైతులు గంజాయి పండించే భూములను గుర్తించి ఆయా భూములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ హక్కుల భూమిలో సాగు చేస్తే అటవీ శాఖ వారు పట్టా రద్దు చేయడంలాంటి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు పటిష్టం చేయాలన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ముందుగా చర్యలు తీసుకోవాలని తదుపరి వారి పునరావాసం గూర్చి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

వ్యవసాయ ఉద్యాన, రెవెన్యు శాఖలు గ్రామాల వారీగా గుర్తించి ప్రత్యామ్నాయ పంటలు ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలుచేయాలన్నారు. వారు క్షేత్ర స్థాయిలో మారుమూల గ్రామాలు పర్యటించి గంజాయి సాగు నుండి రైతులను బయటకు తీసుకు రావాలన్నారు. డిఆర్డిఎ దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి వాడకం నియంత్రణపై క్లబ్బులను ఏర్పాటు చేసి చర్చించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని, మొబైల్ నంబర్ ఇచ్చి గంజాయి సాగు, రవాణా, వినియోగంపై సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య అక్షరాస్యత పై అవగాహనా కల్పించాలని, డి-ఎడిక్షన్ కేంద్రాలు, మానసిక వికాస కేంద్రాల ద్వారా వినియోగదారులలో మార్పులు తీసుకురావాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులకు అందుకు అవసరమైన శిక్షణను ఇచ్చి వారి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కాఫీ బోర్డు ద్వారా అవసరమైన శిక్షనలు ఇప్పించి కాఫీ స్టాళ్ళ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, స్కిల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా ఇతర శిక్షణలు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్పైసెస్ బోర్డు ద్వారా యాలకులు లాంటి సుగంధ ద్రవ్యాల పంటల సాగుకు గల అవకాశాలు పరిశీలించి ఆయా పంటలను ప్రోత్సహించాలని, సూక్ష్మ పరిశ్రమల ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరు చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చేయాలనీ సూచించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ, పోలీసు శాఖ గంజాయి రైతుల, గంజాయి కేసులలో పట్టుబడ్డ వారి వివరాలతో వ్యక్తిగత ప్రొఫైల్స్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తద్వారా వారు కోరుకొనే రంగంలో వారికి అవకాశాలు కల్పించడానికి వీలుంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఎఫ్ఓ వినోద్ కుమార్ డిఆర్ఓ బి. పద్మావతి, ఎస్.ఇ.బి డిఎస్పి శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి వి. మురళి, డిఇఓ పి. బ్రహ్మాజీ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, శాఖల అధికారులు బి.ఎస్. నంద్, రమేష్ కుమార్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ఎల్డిఎం నాయుడు, కాఫీ ఎడి అశోక్, స్పైస్ బోర్డ్ కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీ.వో నెంబర్-3 పునరుద్ధరించాలి

సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర- జీకే వీధి : జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి గిరిజన యువతకు న్యాయం చేయాల్సిందిగా సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పోటీకి సత్యనారాయణ కోరారు. పార్టీ గూడెం కొత్తవీధి మండలం లోని రింతాడ పంచాయతీ ఏబులం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గం సమావేశమును సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి ఈ నెలలో జనరల్ బాడీ సమావేశం చింతపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అన్ని మండలాల శాఖ కార్యదర్శులు, సీనియర్ నాయకులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు. గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకూ ఉపాధ్యాయ పోస్టులు కోసం ఎదురుచూస్తున్న ఆదివాసి అభ్యర్థులకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం సంతోషకరమే అయినా ఆదివాసి ప్రాంతంలో జీవో నెంబర్ త్రీ పునరుద్ధరిస్తే ఆదివాసులకు వందకి 100 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, జీవో నెంబర్-3 చట్టభద్రత కల్పించిన తర్వాతే మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేయాలని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇంగువ రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలక్షన్లో ఇచ్చిన హామీలలో అన్నదాత సుఖీభవ పథకంలో రైతుకు 20 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు రైతుకు వ్యవసాయ సమయంలో ఇస్తే రైతులకు ఆదుకున్నట్టు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు దేశగిరి క్రిష్ణపాదల్, చింతపల్లి మండల కార్యదర్శి పేర్ల పోతురాజు,జర్తా చిన్నబ్బయి పాల్గొన్నారు.

ధారకొండ వద్ద రహదారి కష్టాలు

తొమ్మిది గ్రామాలకు కష్టతరంగా రహదారి

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండల దారకొండ మీదుగా తొమ్మిది గ్రామాలకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిందని ఆయా గ్రామాలకు చెందిన వారు ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామ పంచాయతీ పరిధి లో గతవారం తుఫాను కారణంగా వర్షాలు కురవడంతో గ్రావిల్ రోడ్డు కొట్టుకొని పోవడంతో ప్రయాణించడానికి ఇబ్బందిగా మారిందనీ గ్రామస్తులు తెలిపారు. ఈ రోడ్డు వలన 9 గ్రామాలకు రహదారి సౌకర్యం కోల్పోయామన్నారు దారకొండ చిలక వీధి, జాజి పాకలు, నల్లముక్క దుర్గం, కాకు ల గూడ, మోర్లగడ్డ, గడి బంధ బుడ్డగోయ ఈ గ్రామాలకు వర్షాలు వలన రహదారి కొట్టుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మంగళవారం సపర్ల ఆసుపత్రికి గర్భిణీ ను చెకప్ కోసం తీసుకో వెళ్లాలంటే రోడ్డు గుంతల్లో వాహనాలు దిగబడి పోవడంతో ప్రయాణం చేయుటకు ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వచ్చిందని వాపోయారు. ఇంకా ఎన్నేళ్లు మా కష్టాలు తీరేది అని ఆవేదన చెందారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించి కొట్టుకుని పోయిన రహదారిని మరమ్మతులు చేపట్టి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు చదునుగా చేసి తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని అమ్మవారి దారకుండా పంచాయతీ పీసాకమిటీ వార్డు మెంబర్లుసబ్యులు పరిధిలో గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ముంపునకు గురైన గ్రామం... ఆగ్రహించిన నాయకులు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి... రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామం సోమవారం రాత్రి భారీ వర్షం కురవడంతో ముంపుకి గురైంది. వివరాల్లోకి వెళితే జాతీయ రహదారి విస్తరణలో పనులు జరుగుతుండటంతో, గ్రామానికి అనుకోని ఉన్న పంట కాలువపై కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తోంది. అయితే వర్షాలు వస్తే నీరు బయటికి పోయేలా సరైన మార్గం ఇవ్వకుండా వదిలి వేయడంతో వరద నీరు గ్రామంలోకి చేరి ఇల్లు ముంపునకు గురవుతున్నాయి. గత సంవత్సరం కూడా గ్రామస్తులు ఇదే తరహా ఇబ్బందులు పడ్డారు. విషయం తెలిసిన జెడ్పిటిసి వడుగుల జ్యోతి, జనసేన నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు గ్రామాన్ని సంర్శించి, హైవే అధికారులను నీలదీశారు. రెండు సంవత్సరాలగా గ్రామస్తులు వర్షాలకు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వరదనీరు బయటకుపోయేలా చర్యలు చేపట్టాలని, కల్వర్ట్ పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఇదే రహదారి పూర్తి బురదమైయం కావడంతో వాహనదారులు పలు ఇబ్బందులు గురయ్యారు.

వాయిదా పడిన సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 11న నిర్వహిస్తాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యాసంస్థల బంద్ కారణంగా వాయిదా పడిన సప్లిమెంటరీ ద్వితీయ సెమ్ డిగ్రీ పరీక్షలు ఈనెల 11 నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు ఎం విజయ భారతి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 4న జరగవలసిన డిగ్రీ కళాశాల ద్వితీయ సెమ్ సప్లిమెంటరీ పరిక్షలు బిఎస్సీకి సంబంధించి పిజీక్స్, జూవాలజీ, బిఏకి సంబంధించి ట్రావేల్ మెనేజ్మెంట్, టూరిజం, బికాంకు సంబంధించి బిజినేస్ ఎకనామిక్స్ పరిక్షలను నాలుగున విద్యాసంస్థలు తలపెట్టిన బంద్ కారణంగా వాయిదా చేయడం జరిగిందని, ఆ పరీక్షలను ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆమెతో కళాశాల అధ్యాపకురాలు లీలా పావని పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న పాఠశాల భవనం

విశాలాంధ్ర-కూనవరం : బందారుగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం కొద్దిపాటి వర్షం కురిసినా పెచ్చులూడుతన్నాయి. మంగళవారం తరగతిగదిలో ఉపాధ్యాయురాలు కె.కుమారి పాఠాలు బోధిస్తుండగా ఒక్కసారిగా పెచ్చులూడిపడ్డాయి. పెనుప్రమాదం తృటిలో తప్పింది.దీంతో పిల్లలు భయభ్రాంతులకు గురయ్యారు. కొద్దిపాటి వర్షం కురిసినా భవనం పై కప్పు కురుస్తుండడంతో చేసేది లేక ఆరు బయట కూర్చోబెట్టి పాఠాలు బోధించారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నూతన భవన నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వర్షాకాలం కావడంతో పిల్లలు బయట కూర్చోలేరు లోపల కూడా కూర్చోలేని పరిస్థితి ఉందని అంటున్నారు.

తైక్వాండోలో పట్టణ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: పట్టణానికి చెందిన విద్యార్థులు తైక్వాండోలో ప్రతిభను చాటారు. జూన్ 30 జూలై 1 తేదీలలో 7వ క్యాడెట్ ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఛాంపియన్షిప్ విశాఖపట్నంలో జరిగింది. 12-14 సంవత్సరాల తైక్వాండో-పూమ్సే పరిధిలో బాలికల పట్టీ - కె.హసిత కె.శ్రీ హిత -కాంస్య పతకాలు బాలుర పరిధి ఎం.భార్గవ్ వి.సాయి నవనీత్-కాంస్య పతకాలు పొందారు. ఎమ్మెల్యే-బోనెల విజయచంద్ర చేతులమీదుగా మెడల్స్ అందించారు. బోనెల విజయ్చంద్ర తైక్వాండో ఫెన్సింగ్ కోచ్ అనిల్ కుమార్ శర్మ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

రైతు సేవాకేంద్రాల ద్వారా డిఏపి పంపిణీ : ఏఓ భారతి



విశాలాంధ్ర-గరుగుబిల్లి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించి రైతులకు అవసరమైన డి ఏ పి, యూరియాను, రైతు సేవా కేంద్రాల్లో సరఫరా చేయడం జరుగు తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర, గరుగుబిల్లి, పెద్దూరు, సంతోష పురం, గొట్టివలస, శివ్వాం, రావివలస తదితర గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల్లో డిఏపి, యూరియాను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామాలకు చెందిన రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు. ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయను న్నామని పేర్కొన్నారు. గరుగుబిల్లి రైతుసేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ అక్కేన వంశీకృష్ణ ఆధ్వ ర్యంలో డీఏపీ ఎరువులు పంపిణీ చేశారు.

పచ్చదనంతో పర్యావరణానికి రక్ష : ఎమ్మెల్యే విజయ్చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పచ్చదనం సంతరించుకుంటే పర్యావరణానికి రక్షణ కలుగుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా జగన్నాధపురంలోని రాధంపేటలో తెదేపా జనసేన భాజపా నాయకులు అభిమానులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్యం పెరిగిపోతున్న నేటి రోజుల్లో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ చేయాలని కోరారు పచ్చదనముతోనే కాలుష్యానికి చెక్ పెట్టవచ్చని అన్నారు మొక్కలు నాటి వదిలేయడం సరికాదని దానిని సంరక్షించిన నాడే ప్రయోజనం ఉంటుందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా మెగా బ్లడ్ క్యాంప్, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట : పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర జన్మదిన సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్స్టేషన్ దగ్గర ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జన్మదిన వేడుకలకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు మూడుమండలాల టిడిపి, అధ్యక్ష కార్యదర్శులు జి రవికుమార్, మజ్జి వెంకటేష్, బోను చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళి, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, పెంకి వేణుగోపాలనాయుడు, రామ్మోహన్ నాయుడులు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మొదటి పుట్టినరోజు సందర్భంగా కళ్యాణ మండపంలోనే మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చేవారు బొకేలు, పుష్పగుచ్ఛాలను,సాలువాలు తేవద్దని పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు తేవాలని విజ్ఞప్తి చేశారు. వీటిని పేద పిల్లలకు అందజేయడం జరుగుతుందనివారు తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంపుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై రక్తాన్ని దానం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం రెల్ల గ్రామం వద్ద బీటీ రోడ్డు నిర్మాణం కొరకు కురుపం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు. ఈ బీటీ రోడ్డు గుమ్మలక్ష్మీపురం మండలం రెల్ల గ్రామం నుండి కొత్తవలస గ్రామానికి 1.5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గమనించి 1.45 కోట్ల నిధులతో రోడ్డు మంజూరు అయిందని. రోడ్డు పనులు సకాలంలో పూర్తిచేసి గిరిజనులకు రోడ్డు సదుపాయం కల్పిస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగిన మేరకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపటపు భారతి, బిడ్డిక దమయంతి, మండంగి భూషణ, జనసేన నాయకులు కద్రక మల్లేష్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ను కలిసిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లా కలెక్టర్గా ఆదివారం బాధ్యతలు చేపట్టిన శ్యాంప్రసాద్ను సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు, ఈవి నాయుడు తదితర నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజనుల సమస్యల పైన వివరించారు. గిరిజనులకు మెరుగైన విద్య, వైద్య, రవాణా, తాగునీరు సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం పెట్రోల్ బంక్ సమీపంలోపోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ.షణ్ముఖరావు మాట్లాడుతూ లైసెన్స్, సి.బుక్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు భద్రంగా ఉంచుకోవాలన్నారు.త్రిబుల్ రైడ్, హెల్మెట్, లైసెన్స్ లేకుండా నడిపిన వాహనదారులను జరిమానా విధించారు.

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకున్న బాబు

ఇసుకపేరుతో వైకాపా ప్రభుత్వం 50వేల కోట్లు కొల్లగొట్టింది : మంత్రి గుమ్మిడి

విశాలాంధ్ర-సాలూరు : ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన నెలరోజులలోనే ఉచిత ఇసుక విధానాన్ని సిఎం చంద్రబాబు అమలులోకి తెచ్చారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండలంలో శివరాంపురం గ్రామంలో ఉచిత ఇసుక పాలసీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి తన స్వంత నిధులతో రంగులు వేయిస్తానని స్థానిక నాయకులకు చెప్పారు. స్థానిక తెదేపా నాయకుడు కరిబుగత భాస్కరరావు ఆధ్వర్యంలో శివరాంపురం ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆ తరువాత ఎడ్లబండిపై ప్రయాణిస్తూ ఇసుక రీచ్ ఉన్న స్థలానికి చేరుకున్నారు. స్థానిక నాయకులతో కలసి ఉచిత ఇసుక పాలసీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. గత ప్రభుత్వం ఇసుక కుంభకోణంలో 50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారన్నారు. చంద్రబాబు నెలరోజుల్లోనే ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేసి పేదలకు మేలు చేశారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో పేదల సొంతింటి కల నెరవేరనుందన్నారు. ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణరంగం ఊపందుకుంటుందన్నారు. అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికులకు మంచిరోజులు వచ్చాయన్నారు. ఇకపై రాష్ట్రంలో కార్మికుల ఆత్మహత్యలు ఉండవన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలను నిరోధిస్తూ పేద ప్రజల ప్రగతే ధ్యేయంగా ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం రూపొందించి జిఓ నంబర్ 43ని విడుదల చేసిందన్నారు. దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఇసుక తవ్వకాలు జరిపేలా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ స్థాయి అధికారులతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, అప్పికొండ యుగంధర్, మత్స శ్యాం, దామోదర కృష్ణ, కనకల సూర్యనారాయణ, సత్యనారాయణ, సత్యంనాయుడు, బాలాజీ, జరజాపు తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మరియు పాలకొండ నియోజకవర్గం ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వామివారివి స్వీకరించారు.

తోటపల్లి ప్రధాన కాలువల్లో పూడిక తీతలను వెంటనే తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు డిమాండ్

విశాలాంధ్ర-గరుగుబిల్లి : తోటపల్లి ప్రధాన కాలువల్లో పూడిక తీతలను వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ , జనసేన పార్టీల ఆధ్వర్యంలో తోటపల్లి కాలువలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ తోటపల్లి ఎడమ ప్రధాన కాలువకు ఈ నెల 13వ తేదీన సాగునీరు విడుదల సందర్భంగా కాలువ లో అనేక దగ్గర గండీలు పడడం, అనేక బ్రాంచి కాలువలు వద్ద షట్టర్స్ లేకపోవడంతో చెక్కలు,మంచాలు ప్రమాదకరమైన ముండ్ల కంచెలు వేసి సాగునీరు ఆయా రైతులు మళ్లించికి పోవడంతో పాలకొండ,బూర్జ మండలాలకు అందడం ఎలా సాధ్యమవుతుంది అంటూ కనీసం కాలువలోన పూడికలను,తప్పులు, డొంకలను తొలగించుటకు తాత్కాలిక ప్రాతిపదికన పనులు జరిపించుటకు నిధులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది.

బ్యారేజీ నిర్మాణంలో అప్పటి నీటిపారుదల శాఖ అధికారులు చేసిన తప్పిదానికి ప్రత్యామ్నాయ పరిష్కారం చూపి ప్రస్తుతం ఎడమ ప్రధాన తూము నుంచి 500 మీటర్ల దూరంలో మరో తూముని ఏర్పాటు చేసి అన్ని కోల్పోయిన నిర్వాసితుల వర్షాధార భూములకు సాగునీరు కల్పించుటకు తగిన కృషి చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు తగిన కృషి చేస్తే లిఫ్ట్ ఇరిగేషన్ కన్నా పైన పేర్కొన్న అంశం స శాశ్వత పరిష్కారం అని ఎటువంటి భారం భవిష్యత్తులో ఉండదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ప్రస్తుత కాలువలో పూడికలు తుప్పలు డొంకాలు అనేక చోట్ల ప్రధాన బ్రాంచ్ కాలువలు వద్ద షట్టర్స్ లేకపోవడం అంటే సమస్యల వల్ల వచ్చే ఇబ్బందులనుఈ ప్రత్యక్షంగా చూడటానికి జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్యబాబు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, చేబోతుల లక్ష్మీనారాయణ అధ్యక్షులు తోటపల్లి కాలువల ఆధునికరణ పనులు సాధన సమితి, కిమిడి రామ్మూర్తి నాయుడు కౌర రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు, పామోటి వైకుంత రావు మచ్చ పండరీక్ష నాయుడుమరియు రైతు సంఘం జనసేన పార్టీ నాయకులు కాలువ పరిస్థితి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
బుధవారం 10, జూలై 2024

తేదేపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌కు వీరేష్‌దేవ్, దత్తి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కురుపాం : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ ను తేదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణ రావు మర్యాద పూర్వకంగా కలిసి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా కురుపాం నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు. జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, నియోజకవర్గ ఎన్నికలు పరిశీలకులు అరేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలులేని బీసీ హాస్టల్‌ని జడ్పిటిసి సందర్శన

గత కొంతకాలంగా బీసీ హాస్టల్‌కి పిల్లలు లేక వెలవెలబోతున్న వైనం
ఈ హాస్టల్‌కి ఒక వార్డెన్, మరో ఇద్దరు వర్కర్లు ఉన్నారు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డిగూడెం పంచాయితీ లోని బీసీ కాలనీలో గల బీసీ హాస్టల్ ని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మంగళవారం సందర్శించి హాస్టల్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఈ హాస్టల్లో గత కొంతకాలంగా విద్యార్థులు లేక వేలవేల పోతుందని ఆయనకు సమాచారం అందటంతో ఈ హాస్టల్ ని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు హాస్టల్ని సందర్శించి పరిశీలించారు. ఈ హాస్టల్లో పిల్లలు ఎంతమంది ఉన్నారని వార్డెన్ ని అడగగా, ప్రస్తుతానికి పిల్లలు ఎవరూ లేరని ఆయన చెప్పారు. పిల్లల్ని చేరిక కోసం చర్యలేమి తీసుకోలేదా అని ప్రశ్నించగా, వెళ్లి అడుగుతున్నామనీ పిల్లలు రావడం లేదని వార్డెన్ తెలిపారు. వడ్డిగూడెం, రాజుపేట, రేఖపల్లి తదితర గ్రామాల్లో చుట్టుపక్కల గ్రామాల్లో బీసీ పిల్లలు ఉన్నారు కదా వాళ్ళని చేర్చుకోవచ్చు అని జడ్పిటిసి వార్డెన్ని అడిగితే, 5 కిలోమీటర్లు దాటి ఉన్న ఊర్లలో పిల్లలను మాత్రమే హాస్టల్లో చేర్చుకోవాలని జీవో ఉందని, ఆ నిబంధన ప్రకారం వడ్డీగూడెం, రాజుపేట ఈ గ్రామాల్లోనీ పిల్లల్ని చేర్చుకోలేమని వార్డెన్ సమాధానం ఇచ్చారు. ఈ బీసీ హాస్టల్ పరిస్థితి పై జడ్పిటిసి, మాజీ జడ్పిటిసి సంబంధిత అధికారి అయిన డి బి సి పాడేరు వారితో ఫోన్ ద్వారా మాట్లాడి ఇక్కడి పరిస్థితిని ఆయనకు వివరించి చెప్పారు. దీనికి ఆ అధికారి మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న వారిని హాస్టల్లో చేర్చుకునేటట్లు నేను వార్డెన్ తో మాట్లాడుతాను అని అన్నారని, ఆయన స్వయంగా కూడా ఈ హాస్టల్ని సందర్శిస్తానని చెప్పారనీ, ఈ హాస్టల్ పరిస్థితిపై ఐటిడిఏ పిఓ కి, జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరుస్తానని, ఈ హాస్టల్‌కి పూర్వ వైభవం వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం బీసీ కాలనీ లోని పాఠశాల, గ్రామంలోని రోడ్డును జడ్పిటిసి. రంగారెడ్డి పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి, చదువు ఎలా చెపుతున్నారు, మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారు అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో అన్ని సక్రమంగానే సాగుతున్నట్లు తెలుసుకున్నారు. అదేవిధంగా ఇదే బీసీ కాలనీ గ్రామంలోని ఒక వీధిలో వర్షం పడితే బురదమయంగా మారుతున్న రోడ్డుపై నడిచి వెళ్ళటానికి వీలులేకుండా ఉందని స్థానికులు జడ్పిటిసి కి తెలుపగా ఆయన ఆరోడ్డును పరిశీలించి, ఈ రోడ్డును నిర్మించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం జడ్పీటీసి, మాజీ జడ్పీటీసి లు జిల్లా పరిషత్ ఉన్నత ఉన్నత పాఠశాల ను సందర్శించి, పాఠశాల హెడ్ మాస్టర్ బాబురావుతో మాట్లాడి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, పాఠశాల సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసున్నారు. అలాగే పాఠశాలలో తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు రుచికారంగా సక్రమంగా వండి పెట్టాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి
సమీక్షా సమావేశంలో కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : వ్యవసాయ సిబ్బంది రైతులకు అవసరమైన సేవలందించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు మరియు ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వ్యవసాయ పనుల కాలంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎటువంటి సెలవులను అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు సంభవిస్తే ఎదుర్కోవటానికి అవసరమైన తాత్కాలిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. మట్టి నమూనాలను బట్టి పంటలను వేయుటకు వ్యవసాయ శాస్త్రవేత్తల సేవలను ఉపయోగించుకోవాలని, తద్వారా తక్కువ ఎరువులు వినియోగించి ఎక్కువ దిగుబడిని పొందవచ్చునని జిల్లా కలెక్టరు తెలిపారు. రైతుల అవసరాలు, రైతులు కోరిన విత్తనాలకు ఇండెంట్ ను సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. సాధారణ మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న చిరు ధాన్యాల పంటను కనీసం పది వేల ఎకరాల్లో సాగుచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. చిరు దాన్యాల సాగుపై రైతులకు అవగాహన కలిగించుటకు ప్రచారం చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. చిరు ధాన్యాల సాగు, ప్రోత్సాహానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఉద్యానవన పంటలకు సరైన పంట నిర్వహణ చేపట్టాలని ఆయన ఆదేశించారు. రైతులకు మంచి దిగుబడి రావడానికి ఉద్యానవన అధికారులు కృషి చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుకు రైతుల నుండి ఆసక్తి, అభిప్రాయాలు సేకరించాలని, సాగుకు అవసరమైన సహాయ సహకారాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించాలని తెలిపారు. గిరిజన రైతులపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. రైతులలో అవగాహన కల్పించి, పూర్తి సమాచారంతో రైతులందరికీ కరపత్రాలను అందించాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో మంచి అవకాశాలు ఉన్న జీడిపప్పు, పామాయిల్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి, ఉద్యాన పంటలలో పెట్టుబడి వ్యయం తగ్గించుటకు ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. రైతులకు మంచి ఆదాయం అనేది ప్రాథమిక రంగం ఉద్దేశ్యం కావాలన్నారు. గ్రామంలో జనాభాతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించడానికి కృషి చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. కొనసాగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత సమయానికి పనులు పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. పనులు పూర్తి అయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. జరుగుతున్న పనుల ప్రతి దశ వివరాలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. పనులు నాణ్యతలో రాజీ ప్రసక్తే లేదని ఆయన అన్నారు. అమృత సరోవర్ చెరువులు ఆహ్లాదానికి ప్రతి రూపంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మత్స్యశాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పశుసంవర్థక అధికారి డాక్టర్ ఎస్. మన్మధరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వి. రాధాకృష్ణ, జిల్లా ఆర్డబ్ల్యుఎస్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, డిడబ్ల్యుఎంఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శాంతిశ్వరరావు, సింహాచలం, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎం జేమ్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : ఉపాధిహామీ పథకం పనుల్లో లోపాలను గుర్తించేందుకు సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతోందని పార్వతీపురం మన్యంజిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు అన్నారు. మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న డుమా పిడి రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు లోపాలను గుర్తిస్తే సంబంధిత అధికారుల నుంచి రికవరీ చేయడం జరుగు తుందన్నారు. పలు గ్రామపంచా యతీల నుండి ఉపాధిహామీ పథకం కార్యాలయంకు వేతనదారుల వేలిముద్రలు లేకుండా మస్తర్లు రావడం గుర్తించారు. దీనిపై పిడి రామచంద్రరావు మాట్లాడుతూ ఇకపై వేతనదారులకు సంబంధిం చిన పూర్తి సంతకాలు లేదా వేలు ముద్రలతో కార్యాలయానికి మస్తర్లు అందజేయాలని క్షేత్రసహాయకులకు ఆదేశించారు. అదేవిధంగా పలు గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొలతలు స్వల్ప తేడాలున్నట్లు సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించి ప్రజా వేదికలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మరికొన్ని పంచా యతీల్లో మస్తర్లలో హాజరు లేకుండా వేతనాలు చెల్లించినట్లు సామా జిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. పూర్తి సమాచారంతో మస్తర్లను ఉపాధిహామీ పథకం కార్యాలయంకు అంద జేయాల్సి ఉందని లేనియెడల క్షేత్ర సహాయకులపై కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా పీడి రామచంద్రరావు హెచ్చరించారు. పలుచోట్ల పండ్ల తోట్ల పెంపకం సంబంధించి వేసిన మొక్కలు లేని విషయమును సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో గతంలో వేసిన మొక్కలు లేని కారణంగా ప్రస్తుతం మొక్కలు వేసేందుకు చర్యలు చేపట్టకపోతే సంబంధిత అధికారుల నుంచి అమౌంట్ ను రికవరీ చేయను న్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, డుమా అద నపు ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో విద్యాప్రమాణాలు మెరుగుపడాలి

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్

విశాలాంధ్ర-హుకుంపేట : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యాప్రమాణాలు మెరుగుపడాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ తెలిపారు. మంగళవారం మండలంలోని మజ్జివలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, జి బొడ్డా పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యప్రణాళికలను అమలు చేయడంలేదని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యా యులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని ఆయన అన్నారు. తరచూగా వర్షాలు పడుతుండడంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యార్థులకు సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించారా లేదని ఉపాధ్యాయులని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను పిఓ బోధించారు. అనంతరం ఏమి చదువుతారని విద్యార్థులను ప్రశ్నించారు. ఏంపిసి, బైపిసి గ్రూపుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఆదివారం వేడినీటిలో విద్యార్థుల దుస్తులను ఉతికించాలని వార్డెన్లకు సూచించారు. చర్మవ్యాధులకు తగిన వైద్యం అందించాలని, మందులు సరఫరా చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ప్రజలకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావు, ఏటి డబ్ల్యూ ఓఎల్ రజిని తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామంలో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారులు పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం : ఇద్దరు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)కు చెందిన అధికారులు తమ మిడ్ కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పార్వతీపురం మండలం గుడారివలస గ్రామంలో పర్యటించారు. కొలంబోలోని భారత డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ సత్యంజల్ పాండే మరియు 2008 బ్యాచ్‌కు చెందిన ఎంఇఎ డైరెక్టర్ వివిఎస్‌డిఎల్ సురేంద్ర మంగళవారం పార్వతీపురం చేరుకున్నారు. వీడీవీకేల లబ్దిదారులు, అభిలాష లైబ్రరీల వినియోగదారులతో వారు సంభాషించారు. లబ్ధిదారులు ఆయా రంగాల్లో వ్యవహరిస్తున్న తీరును వివరించారు. గ్రామంలో అధికారులకు సంప్రదాయ స్వాగతం పలికారు. అంతకుముందు వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.విష్ణు చరణ్‌లతో మాట్లాడారు. జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అభిలాష లైబ్రరీలు, ఇన్నోవేటివ్ హబ్, జన్మాన్, వన్ ధన్ వికాస్ కేంద్రాలు, మరియు మైస్కూల్ మైప్రైడ్ గురించి ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. విష్ణుచరణ్ విపులంగా వివరించారు. ఒకజిల్లా ఒక వస్తువును ఉత్పత్తి చేయునపుడు దాని చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఉత్పత్తిగా అభివృద్ధి, ప్రచార చేయాలని డాక్టర్ సత్యంజల్ పాండే సూచించారు. స్థానిక ఉత్పత్తులు కారణంగా దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు విదేశాలలో ఈ ప్రాంతం గుర్తించబడుతుంది. ఉత్పత్తులను మార్కెట్ చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి కె హేమలత, ఎపిఓ, ఐటిడిఎ ఎ. మురళీధర్, జిల్లా ప్రణాళిక అధికారి పి వీరరాజు, జిసిసి డిఎం వి. మహేంద్ర కుమార్, విడి డిఆర్‌డిఎ వై.సత్యం నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సమిష్టిగా ప్రజలకు చేరవేద్దాం

చింతపల్లి సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి సమిష్టిగా పని చేద్దామని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలైన వీధి దీపాలు, త్రాగునీరు, సిమెంట్ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాలక మండలితో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, తెదేపా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, పంచాయతీ కార్యదర్శి కోరాబు శివకుమార్, ఉప సర్పంచ్ నూర్ బాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పంచాయతీ పాలకమండలి సభ్యులు, తెదేపా జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

నేడు గిరిజన శాఖామంత్రి పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి ఈ నెల పదవ తేదీన జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఆమె పదవ తేదీ బుధవారం ఉదయం 06.30 గంటలకు సాలురులో బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 11.00 గంటలకు పాడేరు చేరుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మ. 02.10 గంటలకు పాడేరు ఐటిడిఎ గెస్ట్ హౌస నందు టిడిపి నాయకులతో సమావేశమవుతారు. అనంతరం సా. 04.00 గం.లకు పాడేరు నుండి విశాఖపట్నంకు బయలుదేరి వెళతారు.

రోడ్డుకు మరమ్మత్తులు చేసిన యువకులు

విశాలాంధ్ర-కూనవరం... కొండరాజుపేట టేకులబోరు మధ్యగల బిటి రోడ్డు లారీలు భారీ వాహనాలు తిరగడం వలస రైతులు పైపులు వేసుకోవడం కోసం రోడ్డుని అడ్డంగా తవ్వి పూడ్చకపోవడం వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. స్థానికులు కాలినడన నడవాలన్నా ఇబ్బందికరంగా మారిన రోడ్డుని గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో స్థానిక గిరిజన యువకులు సర్పంచ్ సున్నం అభిరామ్ సహకారంతో ఆటోలపైన చిప్స్ రాళ్లు తెచ్చి రోడ్డుకి మరమ్మతులు చేశారు. అర్జున్ తరుణ్ విజయ్ ముత్తయ్య, తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుకు రీసర్వే నిర్వహించాలి

పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరసాయిబాబా

విశాలాంధ్ర-చింతపల్లి : పదేళ్లు దాటిన పాత ఆధార్ కార్డుదారుల లబ్దిదారులను గుర్తించి రీ సర్వే చేయాలని ఎంపీడీవో వీరసాయబాబా అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. రోజూ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, మురుగుకాలువలు, రహదారులు శుభ్రం చేయాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. పదేళ్లు దాటిన ఆధార్ కార్డు లబ్దిదారులను గుర్తించి మరలా కార్డును పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు గోవిందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అప్రమత్తం అవసరం

విశాలాంధ్ర-పొందూరు : అనారోగ్యమైన రోగులకు మధుమేహవ్యాధి చోకకుండా జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని విశ్రాంత సివిల్ సర్జన్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మల్లిబాబు సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మధుమేహవ్యాదిపై అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. మధుమేహం దేహంలో అన్ని అవయవాలను నాశనంచేసి మరణానికి దారితీస్తుందన్నారు. మధుమేహ లక్షణాలను మొదటిదశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మధుమే హాన్ని అదుపులో ఉంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఎ. ధర్మారా వు. వి. సూర్యనారాయణ, వై. సతీష్, బి. కళ్యాణి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో జలయాత్ర

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పెద్ద ఎర్ర గోవింద పుట్టుగ గ్రామంలో శ్రీ చింతామణి తల్లి,కాళీమాత ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జలయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జలయాత్ర, అంకురార్పణం, రత్నం ముద్ర మండల ఆదివాసం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. జలయాత్ర కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్య లో మహిళలు జలాన్ని కలశాలతో తలపై పట్టుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చింతామణి తల్లి గ్రామ కమిటీ సభ్యులు తోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధరలు నియంత్రణకు ప్రత్యేక కౌంటర్లు

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో నిత్యావసర సరుకులయిన బియ్యం, కంది పప్పు ధరలు నియంత్రణకు జిల్లాలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖలు మరియు రైస్ మిల్లర్స్, హెూల్ సేల్, రిటైల్ డీలర్స్‌తో ధరల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగదారులకు స్థిరమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మొదటి దశగా, వినియోగదారులకు స్థిరమైన ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడానికి జిల్లాల్లో విస్తృత సంప్రదింపులు జరిగాయని ఆయన అన్నారు. ప్రత్యేక కౌంటర్లలో అమ్మిన పరిమాణం, లబ్ధిదారుల సంఖ్య, రోజువారీ ధర వివరాలను చూపించే రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. కౌంటర్ల ద్వారా మంచి నాణ్యమైన సన్నబియ్యం, ఆర్జీ పప్పు మాత్రమే విక్రయించడం జరుగుతుందని అన్నారు. పెద్ద చైన్ రిటైలర్ దుకాణాల్లో కూడా బ్యానర్ల ప్రదర్శన, ఆర్జీ పప్పు, బియ్యం నాణ్యత, ధరలను ప్రదర్శించడం, నిల్వలు, అమ్మకాలు, ఇతర అవసరమైన ఏర్పాట్లపై సరైన పర్యవేక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ప్రత్యేక కౌంటర్లను సందర్శించి, విక్రయాలను పర్యవేక్షణతోపాటు ఆర్ జి పప్పు, బియ్యం విక్రయాల రోజువారీ నివేదికను సమర్పిస్తారని చెప్పారు. ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు పై విస్తృత ప్రచారం కల్పించడానికి, అమలు చేయడానికి, విజయవంతంగా, సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కె. శివ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్. అశోక్ కుమార్, రైస్ మిల్లర్స్, హెూల్ సేల్, రిటైల్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి - ఆర్డిఎంఎ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణ అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా హెూమ్ కంపోస్ట్, వరహాలు గెడ్డ, సన్యాసిరాజు మున్సిపల్ పార్క్ పట్టణ పారిశుధ్యం పై పర్యవేక్షించారు. అనంతరం కమిషనర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూమ్ కంపోస్ట్ విధానం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది. కావున పారిశుద్ధ్య విభాగ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సరైన సమయంలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని పైప్లైన్ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో బకాయి ఉన్న ఆస్తి పన్ను, కొళాయి పన్ను లు సకాలంలో సిబ్బంది వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ కిరణ్, ఏఈ ఆనందరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, రెవెన్యూ అధికారి రూబేన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నారాయణరావు వినయ్, పట్టణ ప్రణాళిక విభాగ అధికారి కనకారావు, శానిటరీ కార్యదర్శులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

గర్భిణీలతో మాట్లాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-చింతపల్లి : గర్భిణీలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రధాని మంత్రి మాతృత్వ సురక్ష అభియన్లో భాగంగా చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన సుమారు 60 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొంత మంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్నారని, అంగన్వాడీ కేంద్రాలు ద్వార పంపిణీ చేస్తున్న పాలు, గుడ్లు, చక్కీలు, రాగిపిండి తదితర పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. రక్తహీనత వలన పలు రుగ్మతలు ఏర్పడడం, బిడ్డ ఎదుగుదలలో లోపాలు ఏర్పడతాయి అన్నారు. వీటిని అధిగమించాలంటే తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు గర్భిణీలకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం లేకుండానే గ్రామసభ ముగించేసారు

కూటమి నాయకులకు సమాచారం ఇవ్వని అధికారులు, పాలకమండ
తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబులు

విశాలాంధ్ర-చింతపల్లి : అధికార ఎన్డీఏ కూటమి నాయకులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా స్థానిక పంచాయతీ అధికారులు, పాలకమండలి గప్‌చుప్‌గా గ్రామ సభను ముగించేసారని తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, జనసేన మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు కిముదు పండు అన్నారు. కేంద్ర రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు (బిజెపి, తెదేపా) ఏర్పడినప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు మంగళవారం నిర్వహించిన గ్రామ సభకు ఎన్డీఏ కూటమి పార్టీల (తెదేపా బీజేపీ జనసేన) కు చెందిన నాయకులకు కనీస సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించడాన్ని వారు తప్పు బట్టారు. అధికారం కోల్పోయినప్పటికీ నేడు జరిగిన గ్రామసభ వైకాపా సభగా మారిందని, కనీసం తమకు మాట్లాడే అవకాశం కల్పించలేదని వారు ఆరోపించారు. ఇకపై అధికారులు నిర్లక్ష్యం విడనాడి అధికార ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులకు ముందస్తు సమాచారం అందించి సమావేశాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుడే కూలీగా...

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరి విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి ఏడాది పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు యూనిఫామ్ బట్టలను, బూట్లును పంపిణీ చేస్తుంది. అయితే వీటిని నేరుగా పాఠశాలల్లో అందించకుండా మండల కేంద్రంలోని విద్యాశాఖ స్కూల్ కాంప్లెక్స్ భవనంలో నిల్వ ఉంచి ఉపాధ్యాయులకు అందజేస్తున్నారు. వాటిని తీసుకొని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడానికి మండల కేంద్రంలో వచ్చి తీసుకెళు తున్నారు. అయితే ఒక పాఠశాలలో 12 నుంచి 30 మంది ఆ తర్వాత కొన్ని యూపీ పాఠశాలల్లో 50 మంది పైగా విద్యార్థులు ఉంటున్నారు. వారికి సరిపడే లగేజీ ఎక్కువగా ఉంటుండడంతో ఉపాధ్యాయులు బస్తాల్లో వాటిని పెట్టి కూలీల అవతారం ఎత్తి మోసుకెళ్తున్నారు. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఒకరోజు మూతపడడమే కాకుండా ఉపాధ్యాయులు కూడా కూలీలు మాదిరిగా పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, బూట్లుతో పాటు ఇతర సామాగ్రిలను నేరుగా పాఠశాలలోనే పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరుతున్నారు.

బదిలీపై వెళ్తున్న జెన్‌కో సూపరిండెంట్ ఇంజనీర్‌కు వీడ్కోలు

విశాలాంధ్ర - సీలేరు... బదిలీపై వెళ్తున్న సీలేరు కాంప్లెక్స్ ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్(సివిల్) కెకెవి.ప్రశాంత్ కుమార్‌కు మంగళవారం కాంప్లెక్స్ పరిధిలోని ఇంజనీర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. రెండున్నర సంవత్సరాల పాటు సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా కొనసాగిన కెకెవి.ప్రశాంత్‌కుమార్‌కు ఉన్నతాధికార్లు జెన్‌కో కేంద్ర కార్యాలయం(విద్యుత్ సౌదా) విజయవాడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జెన్‌కో కళ్యాణ మండపంలో ఈయనకు సివిల్ సెక్షన్ అధికార్లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పంప్డ్ స్టోరేజీ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఈ(ఓఅండ్ఎం) ఎస్-ఎస్.మీరా, ఈఈలు జీ.ప్రభాకరరావు, విజయ్‌కుమార్, వరప్రసాద్, బాలకృష్ణ, రాజేంద్రప్రసాద్‌లు ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు.